పెన్ పవర్
రాయలసీమ
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా। తిరుపతి జిల్లా। చిత్తూరు జిల్లా। వై.ఎస్.ఆర్. కడప జిల్లా।

# మత్స్యకారులకు న్యాయం జరిగే వరకూ పోరాటం

## చలో జువ్వలదిన్నె కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

## వైఎస్ఆర్సిపి కావలి నియోజకవర్గం ఇంచార్జ్ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి

కావలి ఆర్ సి ఇంచార్జ్ పెన్ పవర్ ఫిబ్రవరి 19 మత్స్యకారుల హక్కుల పరిరక్షణకు, వారికి న్యాయం జరిగేలా పోరాటం చేయడంలో వైఎస్ఆర్సిపి ఎప్పుడు మత్స్యకార కుటుంబాలకు అండగా ఉంటుందని వైఎస్ఆర్సిపి కావలి నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం కావలిలోని ఆయన నివాసంలోని వైఎస్సార్సీపీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతాప్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మత్స్యకారుల కుటుంబాల్లో వెలుగులు నింపేందుకు బోగోలు మండలం జువ్వలదిన్నె లో వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో అప్పటి సీఎం జగన్ మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఫిషింగ్ హార్బర్ ను ప్రైవేట్ పరం చేస్తున్న టిడిపి నేతల కుట్రలను ఎదుర్కొనేందుకు చలో జువ్వలదిన్నె కార్యక్రమాన్ని శుక్రవారం వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని, దీనిని నియోజకవర్గంలోని నాయకులు కార్యకర్తలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కావలిలోని వైఎస్ఆర్సిపి కార్యాలయం నుండి ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే చలో జువ్వలదిన్నె కార్యక్రమానికి తీర ప్రాంతాల్లోని మత్స్యకారులతో పాటు పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. దూరప్రాంతాలకు వలస వెళుతున్న మత్స్యకార యువతకు ఉపాధి కల్పించే లక్ష్యంతో వైఎస్ఆర్సిపి ప్రభుత్వం లో అప్పటి సీఎం జగన్మోహన్ రెడ్డి ఫిషింగ్ హార్బర్ నిర్మాణం చేపట్టారని అన్నారు. దీని ద్వారా మత్స్యకారులకే కాకుండా ఎంతోమందికి పరోక్షంగా ఉపాధి లభిస్తుందనే ఉద్దేశంతో దీనిని శరవేగంగా పూర్తి చేయడం జరిగిందన్నారు. అయితే ఎన్నికలు రావడంతో దాని ప్రారంభం వాయిదా పడింది అన్నారు. ఇప్పుడు



టిడిపి ప్రభుత్వం రెండు సంవత్సరాల తరువాత ఫిషింగ్ ఆర్బర్ ను తీసుకొచ్చామంటూ ప్రారంభోత్సవం ను నారా లోకేష్ తో చేయించి దానిని ప్రవేట్ పరం చేసేందుకు కుట్ర పన్నుతున్నారని ధ్వజమెత్తారు. ప్రైవేటు వ్యక్తులకు అప్పగిస్తే స్థానిక మత్స్యకారులు తీవ్రంగా నష్టపోతారని ఆందోళన వ్యక్తం చేశారు. మత్స్యకారులను నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని, వారి తరఫున బలంగా నిలబడే పార్టీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. చలో జువ్వలదిన్నె కార్యక్రమానికి జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షుడు కాకాని గోవర్ధన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డిలతో పాటు పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొంటారని, ఈ కార్యక్రమాన్ని ఘనవిజయం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

# ఘనంగా గంగమ్మ తల్లికి జలాభిషేకం

## త్వరలోనే గంగా భవాని ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

## అందరి సహకారంతో వచ్చే ఉగాది నాటికి పూర్తి కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి వెల్లడి





కావలి ఆర్సి ఇంచార్జ్ పెన్ పవర్ మార్చి 19 కావలి పట్టణం లత హాల్ సెంటర్ లోని శ్రీ గంగా భవానీ అమ్మవారి తిరునాళ్ళ మహోత్సవంలో భాగంగా అమ్మవారికి జరిగిన జాలాభిషేకం కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి పాల్గొన్నారు. పాతూరు శివాలయం నుండి గంగమ్మ గుడి వరకు మహిళలు 901 కలశపు బిందెలు చేపట్టి నిర్వహించిన ఈ జలాభిషేకం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని జాలాభిషేకం నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు. ముందుగా శివాలయం వద్దకు చేరుకున్న ఎమ్మెల్యే ఆ పరమేశ్వరుడిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గంగమ్మ తల్లికి జలాభిషేకం చేసిన మహిళా తల్లులందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి సంవత్సరం ఉగాది సందర్భంగా గంగాదేవికి జలాభిషేకం ఇవ్వడం ఒక పవిత్రమైన సంప్రదాయమన్నారు. గంగమ్మ తల్లి ఆశీస్సులతో కావలిలో కరువు కాటకాలు లేకుండా పాడిపంటలు పుష్కలంగా పండాలని ఆకాంక్షించారు. ఆ తల్లి దీవెనలతో అష్ట ఐశ్వర్యాలు వెల్లివిరిసేలా కావలి అభివృద్ధి చెందాలన్నారు. గంగమ్మ తల్లి ఉండే ఈ ప్రాంతం దేవతలకు నిలయంగా అభివృద్ధి చెందుతోందన్నారు. ఇప్పటికే పోలేరమ్మ గుడి, బ్రహ్మంగారి గుడి నిర్మాణాలు పూర్తయ్యాయని, గంగాదేవి ఆలయ నిర్మాణం కూడా చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఈ ఉగాది పర్వదినాన అందరూ కలిసి ఒక మంచి సంకల్పంతో గంగాదేవి గుడి నిర్మాణానికి పూనుకోవాలని పిలుపునిచ్చారు. నీరు లేకపోతే సృష్టికి మనుగడే లేదని, ఆ నీటికి ఆధారమైన గంగాదేవి ఆశీస్సులతోనే మన జీవితం కొనసాగుతుందన్నారు. అందువలన గంగాదేవి ఆలయ నిర్మాణాన్ని అత్యంత ప్రాధాన్యతతో చేపట్టాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. త్వరలోనే గంగాదేవి ఆలయానికి శంకుస్థాపన చేసి, వచ్చే ఉగాది నాటికి ఆలయ నిర్మాణాన్ని పూర్తి చేసేలా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, మహిళలు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ సేవన్ లయన్స్ ఆధ్వర్యంలో ఉగాది పండుగ వేడుకలు





కావలి ఆర్ సి ఇంచార్జ్ పెన్ పవర్ మార్చ్ 19 కావలి పట్టణంలోని శ్రీ తిరుమల జనరల్ స్టోర్స్ వద్ద వాసవి క్లబ్ సెవెన్ లైన్స్ ఆధ్వర్యంలో పరాభవనామ సంవత్సర ఉగాది పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. షడ్రుషులతో కూడిన ఉగాది పచ్చడని అందజేశారు. కావలిశాఖకి చెందిన వాసవి క్లబ్ సెవెన్ లైన్స్ అధ్యక్షులు సువర్ణ శ్రీనివాస్,వాసవి లెజెండ్స్అనుమల శెట్టి కామాక్షి ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు ఘనంగానిర్వహించారు. ముందుగా శ్రీ వాసవి అమ్మవారి,తెలుగుతల్లి చిత్రపటాలను దర్శించుకున్నారు. అనంతరం ఉగాది పచ్చడిని పంపిణీ చేశారు. ప్రజలఅందరికి ఈ ఏడాది మంచి జరగాలని,సుఖ సంతోషాలు తో ఉండాలి అని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ వనిత లెజెండ్స్ సభ్యులు అనుమల శెట్టికామాక్షి ,దుగ్గిశెట్టి హేమలత ,వేమూరిసువర్ణ ,లక్ష్మి , వాసవి క్లబ్ జిల్లా డివిజనల్ ఆఫీసర్ డా.పాదర్తి నాగరాజు,

సువర్ణ శ్రీనివాసులు,కార్యదర్శి పెసల పవన్ ,యోల్చురి రవి,రాజా సుబ్బారావు,పాదర్తి ఉదయ్ కుమార్,తెలుగు ధ్యానపీఠం అధ్యక్షులు జిల్లా శ్రీనివాసులు, లోక్ అదాలత్ సభ్యులు మాలకొండ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే డా.పాశిం సునీల్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా ఇఫ్తార్ విందు





గూడూరు,పెన్ పవర్, మార్చి,19: పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా గూడూరు పట్టణ పరిధిలోని ఇందిరమ్మ కాలనీలో ఉన్న మసీద్‌లో ముస్లిం సోదరుల కోసం ఘనంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని గూడూరు శాసన సభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ గారు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసం ఆత్మీయత, దయ, సేవా భావానికి ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ పరస్పర సహకారం, సౌహార్దంతో జీవించాలని ఆకాంక్షించారు. ముస్లిం సోదరులతో కలిసి ఉపవాస విరమణ చేయడం ఆనందంగా ఉందన్నారు. ఈ ఇఫ్తార్ విందులో నాయకులు తానంకి నానాజీ,తిరుపతి జిల్లా పార్లమెంట్ అధికార ప్రతినిధి ఎం డి.రహీం,నాయకులు జహంగీర్,షఫీ మౌలానా,జబ్బర్ మౌలానా, సజ్జాద్ మౌలానా,పట్టణంలోని పలువురు ముస్లిం పెద్దలు, యువకులు , స్థానిక నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమం సౌహార్ద వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.

# పంచాయితీ సిబ్బందికి పురస్కారాలు



బుచ్చిరెడ్డిపాలెంపెన్ పవర్ మార్చి 19.తెలుగు సంవత్సరాది సందర్భం గా దామరమడుగు పంచా యతీ లో పనిచేస్తున్న సిబ్బందికి ఆ గ్రామ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పురస్కారాలుఅందజేయడం ఎంతో ఆనందంగాఉందని టిడిపి యువనేత వేమిరెడ్డి అర్జున్ రెడ్డి అన్నారు దాము లమడుగు గ్రామం లోని పార్టీ కార్యాల యంలో ఏర్పాటు చేసిన పురస్కార ఉగాది సందర్భంగా 300 మంది పరిశుద్ధ కార్మికులకు ఆశ అంగనవాడి వర్కర్లు వితంతువులుచిరు వ్యాపారాలను పండగ పూట కొత్త బట్టలు 800మందిముస్లింకుటుంబాలకు రంజాన్ తోఫాపంపిణీ చేశారు ఈకార్య క్రమంలో బుచ్చిరెడ్డిపాలెం చైర్ పర్సన్ మోర్లసు ప్రజామురళిపార్టీపట్టణఅధ్యక్షుడు గుత్తశ్రీనివాసులురూరల్అధ్యక్షులు బెజవాడజగదీష్ కె.విశేషయ్యఇంకా పలువురుసర్పంచులు పాల్గొన్నారు

# జైలు నుండి పిన్నెల్లి విడుదల





నెల్లూరు పెన్ పవర్ మార్చి 19. నెల్లూరు సెంట్రల్ జైల్లో గత 98 రోజులుగా ఉన్న పిన్నెల్లి రామకృష్ణారెడ్డి కోర్టు బెయిల్ మంజూరు చేయడంతో గురువారం విడుదల అయ్యారు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి విడుదల సందర్భంగా మాజీ మంత్రి ఉమ్మడి నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ నెల్లూరు రూరల్ ఇన్చార్జి ఆనం విజయకుమార్ రెడ్డి ఘన స్వాగతం పలికారు కార్యకర్తలను కలిసిన అనంతరం నెల్లూరులోని కాకాణి నివాసానికి చేరుకున్న పిన్నెల్లి రామకృష్ణారెడ్డి కాకాణి నివాసంలో ముఖ్య నాయకులను కలిసి,మాట్లాడి,మాచర్లకు బయలుదేరి వెళ్లిన పిన్నెల్లి రామ కృష్ణారెడ్డి ఈ సందర్భంగా కాకాణి మాట్లాడుతూ. ఉగాది పర్వదినాన పిన్నెల్లి రామకృష్ణారెడ్డి విడుదల కావడం సంతోషం కలిగించడంతోపాటు, ఇది ఒక శుభ సూచకమని పేర్కొన్నారు

# ఆపస్ ఆధ్వర్యంలో ఉగాది ఉత్సవం



బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ మార్చి 19. ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (ఆపస్) ఆధ్వర్యంలో గురువారం ఉగాది ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆపస్ జిల్లా అధ్యక్షులు కే.రాజగోపాల్ మాట్లాడుతూ ప్రకృతికి ఉత్తేజం, చైతన్యం ప్రసాదించే పండుగ, అందరూ సమభావంతో సంతోషంగా ఆహ్లాద వాతావరణంలో ఆనందాల గుబాలింపుతో జరిపే ఉత్సవం ఉగాది అన్నారు. అనంతరం ఉగాది పచ్చడి వితరణ చేసి షడ్రుచుల సమ్మేళనంతో కష్టనష్టాలకు ఓర్చుకొని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం ప్రసాద వితరణ గావించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సురేంద్ర, మల్లికార్జున నాయకులు పెంచలయ్య, హాజరత్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉగాది శుభాకాంక్షల సందడి -- బీజేపీ నేత కోలా ఆనంద్‌కు ఘన సన్మానం



శ్రీకాళహస్తి, పెన్ పవర్, మార్చి ,19 :పరాభవ నామ సంవత్సర ఉగాది పండుగ సందర్భంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తీశ్వర స్వామివారి దేవస్థానం శేషవస్త్రంతో ఆయనను అలంకరించి, ప్రత్యేకంగా గౌరవించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం పాలకమండలి సభ్యురాలు కోలా వైశాలి కూడా పాల్గొన్నారు. జిల్లా ఉపాధ్యక్షులు వేళాగారం సుబ్రమణ్యం రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు బీజేపీ నాయకులు హాజరై, కోలా ఆనంద్ కి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు కలిసి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా కోలా ఆనంద్ మాట్లాడుతూ, ఈ నూతన సంవత్సరం ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు నింపాలని ఆకాంక్షించారు. ఉగాది పండుగతో కొత్త ఆశలు, కొత్త విజయాలు అందరికీ లభించాలని కోరుతూ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. కోలా వైశాలి మాట్లాడుతూ, "పరాభవ నామ సంవత్సరంలో చెడు ఆలోచనలను జయించి, ప్రతి ఒక్కరూ ఆత్మపరిశీలనతో మంచి మార్గంలో నడవాలని, ప్రతి ఇంటా సంతోషం నెలకొనాలని" ఆశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొండేటి గోపాల్, జిల్లా కిషన్ మోర్చా అధ్యక్షులు కునాటి నాగరాజు, బీజేపీ నాయకులు జీవి అమర్నాథ్, పుణ్యం డిల్లీ కుమార్ రెడ్డి, ఆముదాల మునిరాజా, హుకీం సింగ్, చంద్రయ్య, కండాడు సుధాకర్, పరుకూరు మునిబాబు తదితరులు పాల్గొన్నారు.

# పుత్తూరు వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉగాది సంబరాలు

పుత్తూరు :పెన్ పవర్,మార్చి, 19: పుత్తూరు పట్టణంలో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉగాది పండుగను పురస్కరించుకుని ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పుత్తూరు ప్రభుత్వ వైద్యశాల వద్ద, అంబేద్కర్ సర్కిల్ సమీపంలో ప్రజలకు ఉగాది పచ్చడిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాసులు రెడ్డి, వాకర్స్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు డాక్టర్ రవి రాజు, వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కె.ఎల్. మూర్తి, సెక్రటరీ ఏ. రఫీ అహమ్మద్ పాల్గొన్నారు. అలాగే సభ్యులు మాధవనాయుడు, మునికృష్ణ, ప్రసాద్ వర్మ, రమణ, కుప్పయ్య శెట్టి, రఘు, హనుమంత రావు, శ్రీధర్ రాజు, శ్రీనివాసులు నాయుడు, రమేష్, ఆర్ముగం, కృష్ణమూర్తి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఘనంగా పరాభవ నామ సంవత్సర వేడుకలు.

## --జిల్లా ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలి.-- జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు.










తిరుపతి క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, మార్చి 19. జిల్లా ప్రజలందరికీ పరాభవ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలని, ప్రతి ఒక్కరి కుటుంబశీ లో ఈ సంవత్సరం సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తున్నామని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ తిరుపతి ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు సంయుక్తంగా పేర్కొన్నారు.గురువారం ఉదయం స్థానిక కచ్చపి ఆడిటోరియం నందు జరిగిన శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది వేడుకల కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే తో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...... రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం ఉగాది పురస్కారాలను నిర్వహించడం జరుగుతోందని ఇందులో భాగంగా నేడు తిరుపతిలోని కచ్చపి ఆడిటోరియం నందు ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సంస్కృతిక కార్యక్రమాలను, కవి సమ్మేళనాలు నిర్వహించడం జరిగిందని, పండితులతో ఘనంగా పంచాంగ శ్రవణం చేయడం జరిగిందని తెలిపారు. అదే విధంగా గత సంవత్సరం లో వివిధ కళలలో ప్రతిభ చూపిన వారిని పురస్కరించడం జరిగినదని తెలిపారు. వీరిని జిల్లా ప్రజలు స్ఫూర్తిగా తీసుకుని తమ జీవితాల్లో ముందుకెళ్లాలని కోరుతున్నానని అన్నారు.

ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు..... జిల్లా ప్రజలందరికీ పరాభవ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఉగాది పర్వదినాన ప్రతి కుటుంబంలోని పెద్దలు, పిల్లలు కలిసి పాలు పంచుకుంటూ ఉగాది పచ్చడిలోని షడ్రుచులు ఆస్వాదిస్తూ గత సంవత్సరములోని అనుభవాల నుండి నేర్చుకుంటూ ఈ ఉగాది సంవత్సరం లో తాము చేయవలసిన, సాధించవలసిన పనులపై దృష్టి పెట్టాలని వాటిని సాధించే దిశగా తమ జీవితాల్లో ముందుకు వెళ్లాలని తెలిపారు. ప్రతి ఒక్కరికీ గెలుపోటములు సహజమని ఓటమి తరువాత గెలుపు లభిస్తుందని, ఈ నూతన ఉగాది సంవత్సరం అందరికీ ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏడుకొండల వెంకటేశ్వర స్వామి, తాతయ్య గుంట గంగమ్మ తల్లి ఆశీస్సులతో ఉండాలని కోరుతూ మన గౌ.ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు, గౌ. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆంధ్ర రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షిస్తున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ గ్రీనింగ్ అండ్ బ్యూటీఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్ సుగుణమ్మ, రాష్ట్ర యాదవ్ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, తుడా చైర్మన్ దివాకర్ రెడ్డి, రాష్ట్ర హ్యాండీక్యాఫ్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పరిరక్షణ యాత్ర ఘన విజయంతో ముగింపు -- కాంగ్రెస్ పోరాటమే ప్రజలకు ఆశ్రయం: తలపా దామోదరం రెడ్డి







శ్రీకాళహస్తి, పెన్ పవర్, మార్చి,19 : శ్రీకాళహస్తి: ఆంధ్రప్రదేశ్ పిసిసి అధ్యక్షురాలు వై . ఌ. షర్మిల రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ఉపాధి హామీ పరిరక్షణ యాత్ర విజయవంతంగా ముగిసినట్లు శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ, ఫిబ్రవరి 2న అనంతపూర్ జిల్లాలో ప్రారంభమైన ఈ యాత్ర, నేటి విశాఖపట్నం జిల్లాలో ఘనంగా ముగిసిందన్నారు. రాష్ట్రంలోని సుమారు 29 జిల్లాల్లో 48 సభలు నిర్వహించి ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించినట్లు వివరించారు. ఈ యాత్రకు అన్ని వర్గాల ప్రజల నుంచి విశేష స్పందన లభించిందని తెలిపారు. ఉపాధి హామీ కూలీలు "కొత్త చట్టం వద్దు -- పాత చట్టమే ముద్దు" అనే నినాదంతో తమ అభిప్రాయాలను స్పష్టంగా వెల్లడించారని, వారి హక్కుల పరిరక్షణ కోసం ఈ యాత్ర కీలక పాత్ర పోషించిందన్నారు. శ్రీమతి వైఎస్ షర్మిలా రెడ్డి ఉక్కు సంకల్పంతో చేపట్టిన ఈ యాత్ర ఫలితంగా కొత్త చట్టం అమలును మరో రెండు నెలలు వాయిదా వేయించగలిగిందని ఆయన పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై రాష్ట్రంలో నేడు కాంగ్రెస్ పార్టీ మాత్రమే గళమెత్తి పోరాడుతోందని, రాబోయే రోజులు కాంగ్రెస్ పార్టీవేనని తలపా దామోదరం రెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ యాత్రలో మాజీ కేంద్ర మంత్రులు, మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ సమన్వయకర్తలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొని యాత్రను విజయవంతం చేశారు.

# ఉగాది శుభాకాంక్షల సందడి -- బీజేపీ నేత కోలా ఆనంద్‌కు ఘన సన్మానం



శ్రీకాళహస్తి, పెన్ పవర్, మార్చి ,19 : పరాభవ నామ సంవత్సర ఉగాది పండుగ సందర్భంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తీశ్వర స్వామివారి దేవస్థానం శేషవస్త్రంతో ఆయనను అలంకరించి, ప్రత్యేకంగా గౌరవించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం పాలకమండలి సభ్యురాలు కోలా వైశాలి కూడా పాల్గొన్నారు. జిల్లా ఉపాధ్యక్షులు మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు బీజేపీ నాయకులు హాజరై, కోలా ఆనంద్ కి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు కలిసి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కోలా ఆనంద్ మాట్లాడుతూ, ఈ నూతన సంవత్సరం ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు నింపాలని ఆకాంక్షించారు. ఉగాది పండుగతో కొత్త ఆశలు, కొత్త విజయాలు అందరికీ లభించాలని కోరుతూ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. కోలా వైశాలి మాట్లాడుతూ, "పరాభవ నామ సంవత్సరంలో చెడు ఆలోచనలను జయించి, ప్రతి ఒక్కరూ ఆత్మపరిశీలనతో మంచి మార్గంలో నడవాలని, ప్రతి ఇంటా సంతోషం నెలకొనాలని" ఆశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొండేటి గోపాల్, జిల్లా కిషన్ మోర్చా అధ్యక్షులు కునాటి నాగరాజు, బీజేపీ నాయకులు జీవి అమర్నాథ్, పుణ్యం డిల్లీ కుమార్ రెడ్డి, ఆముదాల మునిరాజా, హుకీం సింగ్, చంద్రయ్య, కందాడు సుధాకర్, పరుకూరు మునిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే డా.పాశిం సునీల్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా ఇఫ్తార్ విందు





గూడూరు,పెన్ పవర్, మార్చి,19: పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా గూడూరు పట్టణ పరిధిలోని ఇందిరమ్మ కాలనీలో ఉన్న మసీద్‌లో ముస్లిం సోదరుల కోసం ఘనంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని గూడూరు శాసన సభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ గారు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసం ఆత్మీయత, దయ, సేవా భావానికి ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ పరస్పర సహకారం, సౌహార్దంతో జీవించాలని ఆకాంక్షించారు. ముస్లిం సోదరులతో కలిసి ఉపవాస విరమణ చేయడం ఆనందంగా ఉందన్నారు. ఈ ఇఫ్తార్ విందులో నాయకులు తానంకి నానాజీ,తిరుపతి జిల్లా పార్లమెంట్ అధికార ప్రతినిధి ఎం డి.రహీం,నాయకులు జహంగీర్,షఫీ మౌలానా,జబ్బర్ మౌలానా, సజ్జాద్ మౌలానా,పట్టణంలోని పలువురు ముస్లిం పెద్దలు, యువకులు , స్థానిక నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమం సౌహార్ద వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.

# కృప సేవా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం





గూడూరు, పెన్ పవర్,మార్చి, 19: గూడూరు పట్టణంలోని నెల్లటూరు కట్ట కింద గిరిజన కాలనీలో పేద ప్రజలకు కృప సేవా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. రంజాన్ పండగ సందర్భంగా ముఖ్య దాతలు షేక్ బాషా, బషీర దంపతులు, వారి కుమార్తె షేక్ పర్వీన్ సంపూర్ణ సహకారంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సుమారు 50 కుటుంబాలకు చెందిన గిరిజనులు, నిరుపేదలు, వృద్ధులు, చిన్నపిల్లలు, వితంతువులకు అన్నదానం చేశారు. ట్రస్ట్ అధ్యక్షుడు కటకం శ్రీనివాసులు మాట్లాడుతూ పేదలకు సేవ చేయడం ఎంతో ఆనందంగా ఉందని, ఈ కార్యక్రమానికి సహకరించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే సంస్థ చేపడుతున్న పలు సేవా కార్యక్రమాలకు తోడ్పడుతున్న అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు అత్తి మంజరి గోపాల్, కన్వీనర్ పర్వతాల రమేష్, సభ్యులు పేయ్యల రమణయ్య, కసుకుర్తి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి తిరిగి సమస్యలు తెలుసుకున్న, మేయర్ సుజాత





నెల్లూరు పెన్ పవర్ మార్చి 19. మంత్రి పొంగూరు నారాయణ ఆదేశాల మేరకు నెల్లూరు నగరపాలక సంస్థ మేయర్ దేవరకొండ సుజాత వెంకటేశ్వరపురం లోని పాత పెట్రోల్ బంక్ దగ్గర నుండి గాంధీ గిరిజన కాలనీ తదితర ప్రాంతాలలో అధికారులతో కలిసి పర్యటించారు భాగంగా స్థానిక ప్రజలతో మేయర్ ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు స్థానిక సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ అధికారులను మేయర్ ఆదేశించారు పారిశుద్ధ నిర్వహణను.మరింత మెరుగుగా చేపట్టి బహిరంగ ప్రదేశాలలో వ్యర్ధాలు వేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు డివిజన్ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో తోమల నిర్వహణ కోసం ఫాగింగ్ స్ప్రేయింగ్ చర్యలను క్రమం తప్పకుండా చేపట్టాలని శానిటేషన్ విభాగం అధికారులను ఆదేశించారు అన్ని డ్రైవ్ కాలవల్లో పూడికతీత పనులతో పాటు స్టీల్ వ్యర్ధాలను ఎప్పటికప్పుడు తొలగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు

# యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పనే కూటమి ప్రభుత్వ లక్ష్యం



కోవూరు పెన్ పవర్ మార్చి 19. ఎన్నికల ముందు చేసిన ప్రతి హామీ అమలు చేసాం.అధికారంలోనికి వచ్చిన 20 నెలల్లోనే 6 లక్షలు28 వేల 347 ఉద్యోగాలు.జాబ్ క్యాలెండర్ అంటే కేవలం ప్రకటన కాదు, నిరుద్యోగుల ఉపాధి కల్పనకు ఒక భరోసా.మానవతా దృక్పథంతో ఒక్క కోవూరు నియోజకవర్గంలోనే సీఎంర్ఫ్ ద్వారా అనారోగ్య బాధితులకు 8 కోట్లు ఆర్థిక సహాయం.కోవూరు నియోజకవర్గ ప్రజానీకానికి ఉగాది మరియు రంజాన్ శుభాకాంక్షలు.ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి.కూటమి ప్రభుత్వ 20 నెలల పరిపాలనను అభివృద్ధి సంక్షేమాలకు చిరునామాగా అభివర్ణించారు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి నెల్లూరు నగరం మాగుంట లేఔట్ లోని ఆమె నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కోవూరు నియోజకవర్గ ప్రజానీకానికి ఉగాది మరియు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఉగాది కానుకగా ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ విడుదల చేసిన సందర్భాన్ని పురస్కరించుకుని ఆమె మాట్లాడుతూ యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన 20 నెలల్లోనే 6 లక్షలు28 వేల 347 ఉద్యోగ అవకాశాలు కల్పించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆమె ప్రస్తావించారు. రానున్న రోజులలో రాష్ట్రంలో 23 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్నారని తద్వారా 25 లక్షల ఉద్యోగ అవకాశాలు వచ్చే అవకాశం ఉందన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో అమలు చేసిన తల్లికి వందనం, స్త్రీ శక్తి, మత్స్యకార భరోసా మరియు అన్నదాత సుఖీభవ పథకాలతో ప్రజలకు ఎంతో లబ్ధి చేకూరిందని కొనియాడారు. మానవతా దృక్పథంతో ఒక్క కోవూరు నియోజకవర్గంలోనే సీఎంర్ఫ్ ద్వారా అనారోగ్య బాధితులకు 8 కోట్లు ఆర్థిక సహాయం చేసినట్లు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. సంక్షేమం అభివృద్ధి సమపాళ్లలో అమలు చేయగల సామర్థ్యం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాత్రమే ఉందని ఆమె కూటమి ప్రభుత్వ పాలను ప్రశంసించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ ప్రకటించి భారీగా టీచర్ పోస్టులను భర్తీ చేయడమే కాకుండా మరోసారి డీఎస్సీ ద్వారా 3 వేల జూనియర్ లెక్చరర్ పోస్టుల భర్తీ కోసం చేస్తున్న ప్రయత్నాలను ఆమె వివరించారు. పరిపాలనలో అతి కీలకమైన గ్రూప్-1, గ్రూప్-2 ఉద్యోగాల కోసం దాదాపు 600 పోస్టులతో పాటు శాంతిభద్రతల పరిరక్షణ కోసం 1 వెయ్యి మంది పోలీస్ కానిస్టేబుల్, 400 మంది ఎక్సైజ్ కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం నిరుద్యోగ యువత పాలిట ఆశా కిరణం లాంటిదని ఆమె ప్రభుత్వం నిర్ణయాన్ని స్వాగతించారు. జాబ్ క్యాలెండర్ అంటే కేవలం ప్రకటన మాత్రమే కాదని అది నిరుద్యోగుల ఉపాధి కల్పనకు ఒక భరోసా అన్న విషయాన్ని కూటమి ప్రభుత్వం ఆచరణలో అమలు చేసిందని కొనియాడారు.


# రోసనూరు,రాజుపాలెం బస్సు నడిపే విషయంలో మీనమేషాలు లెక్కిస్తున్న సూళ్లూరుపేట ఆర్టీసీ...

## గ్రామస్తులు సహకరిస్తున్న ఆర్టీసీ అధికారులు పట్టించుకోవడంలేదని ప్రజల ఆవేదన..



పెళ్లకూరు, పెన్ పవర్, మార్చి 19 తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలం రోసనూరు, రాజుపాలెం గ్రామానికి రోడ్డు సౌకర్యం ఉన్న ఈ రూట్ లో కాకుండా మరో రూట్ లో ఒకటి రెండు ట్రిప్పులు తిప్పుతున్నారు,అని దీనివల్ల రెట్టింపు దూరము పైగా అనుకూలంగా ఉండటం లేదు అని అందుకే అభద్రతాభావంతో ఆటోలలో ప్రయాణం చేయవలసి వస్తుందని బస్సులో విద్యార్థులకు ఉచిత ప్రయాణం,అలాగే మహిళలకు స్త్రీ శక్తి పథకం దివ్యాంగులకు దివ్యాంగ శక్తి ద్వారా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం ఉన్న ప్రైవేటు వాహనాల్లో అదనపు భారంతో ప్రయాణం చేయవలసి వస్తుందని ఆ గ్రామస్తులు ఎదుర్కొంటున్న సమస్యను ఈనెల 7వ తేదీన "పెన్ పవర్ పత్రికలో రోడ్డు సౌకర్యం ఉన్న బస్సు సౌకర్యం లేని రోసనూరు,రాజుపాలెం".. అనే శీర్షికతో ప్రచురితం కావడంతో ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపరెడ్డి. సురేష్ రెడ్డి . వెంటనే స్పందించి ఆర్టీసీ అధికారులను సమస్యను పరిశీలించి పరిష్కరించవలసిందిగా ఆదేశించడం జరిగింది. అధికారులు స్పందించి బస్సులు నడపడానికి షెడ్యూల్ తయారు చేస్తున్నాము అని గ్రామస్తులను ఒకసారి కలవమనగా కొంతమంది గ్రామస్తులు సూళ్లూరుపేట ఆర్టీసీ డిపో మేనేజర్ ను ఈనెల 8వ తేదీన కలవడం జరిగింది. గతంలో రోసనూరు,రాజుపాలెం పేరుతో ఐదు ట్రిప్పులు నడిచేవని నైట్ హాల్ట్ ఉండి గ్రామంలో ఉండి ఉదయం బయలుదేరి వెళ్ళేది బస్సు ఇప్పుడు కూడా ఆ విధంగా నడపాలని కోరగా ఇప్పుడు నడుపుతున్నవి కాకుండా మూడు ట్రిప్పులు నడుపుతామని అది తూర్పు కనుపూరు ముత్యాలమ్మ జాతర తర్వాత ఉన్నత అధికారులతో మాట్లాడి తప్పకుండా బస్సు నడిపే విధంగా హామీ ఇవ్వడం జరిగింది. అయితే ఆర్టీసీ బస్సులో ఎక్కకపోవడం వల్ల బస్సులో నడపడం లేదని గ్రహించి కొంతమంది మహిళలు ఆర్టీసీ బస్సు సురక్షితము పైగా బస్సులు రాయితీ సౌకర్యాలు ఉచిత సౌకర్యాలు అనుకోకుండా ప్రమాదం జరిగిన ఆ కుటుంబానికి బీమా ప్రయోజనాలు ఉన్నాయని. కాబట్టి మనమంతా ఆర్టీసీ బస్సులో ఎక్కాలని గ్రామస్తులను చైతన్యం చేయడం జరిగింది. అన్ని విషయాలు సూళ్లూరుపేట ఆర్టీసీ డిపో వాళ్ళ దృష్టికి వెళ్లిన ఇంతవరకు బస్సు నడపకుండా మీనమేషాలు లెక్కిస్తున్నారని ప్రజలు అసహనాన్ని,ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. రెండు రోజుల్లో ప్రజాప్రతినిధులను, ఉన్నతాధికారులను కలుస్తామని తెలియజేశారు. అయితే అధికారులు ఎలా స్పందిస్తారు వేచి చూద్దాం ...

# శ్రీకాళహస్తీశ్వర దేవస్థానంలో ఉగాది వేడుకలు ఘనంగా -- భక్తులకు ప్రసాదాల పంపిణీ



శ్రీకాళహస్తి,పెన్ పవర్,మార్చి,19 : శ్రీకాళహస్తి పట్టణంలోని శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం లో ఉగాది పండుగ సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ఆలయాన్ని పూలతో, తోరణాలతో అలంకరించి ఉత్సవ వాతావరణం నెలకొల్పారు. ఉదయం నుంచి ప్రారంభమైన పూజా కార్యక్రమాల్లో భాగంగా స్వామివారికి, అమ్మవారికి అర్చకులు ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం కర్పూర నీరాజనాలు సమర్పించి, వేద మంత్రోచ్చారణల మధ్య గ్రామోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకుని ఆశీర్వాదాలు పొందారు. దేవస్థానానికి విచ్చేసిన ప్రముఖులు కూడా పూజల్లో పాల్గొని, రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా దేవస్థానం పాలకమండలి సభ్యులు మరియు అధికారులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ముఖ్యంగా మహిళలకు వస్త్రాలు, కుంకుమ, గాజులు వంటి ప్రసాదాలను పంపిణీ చేయడం విశేషంగా నిలిచింది. అలాగే, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దేవస్థానం తరఫున ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భద్రతా సిబ్బంది, వాలంటీర్లు సేవలందిస్తూ దర్శనానికి వచ్చిన భక్తులను సక్రమంగా మార్గనిర్దేశనం చేశారు. ఉగాది పర్వదినం సందర్భంగా నిర్వహించిన ఈ వేడుకలు భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని పంచగా, ఆలయం అంతటా భక్తి పరవశం అలుముకుంది.


# ప్రమాదంలో గాయపడిన యువకుడికి ఆర్థిక సాయం ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి





బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ మార్చి 19. పెనుబల్లిగ్రామంలోఅరుంధతివాడలో నివసిస్తున్న 10 వ తరగతి చదువుతున్న మదన్ అనే విద్యార్థి 16/03/26 న రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు నెల్లూరు లో ఉన్న కిమ్స్ ఆసుపత్రిలో వెంటిలేషన్ పై చికిత్స పొందుతూ ఉన్నాడు. ఈ విషయాన్ని స్థానిక నాయకులు కమలాకర్ రెడ్డి ద్వారా శాసనసభ్యురాలు ప్రశాంతి రెడ్డి తెలియజేశారు.వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మదన్ వైద్య ఖర్చులు నిమిత్తం 3,65,396 రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ ( ఎల్ ఓ సి ) చెక్కు ని యువ నాయకుడు అర్జున్ రెడ్డి చేతుల మీదుగా తల్లి తండ్రిలు గు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు మహేంద్ర,సర్పంచి పెంచలయ్య,రవీంద్ర, మధు, సుధాకర్ రెడ్డి, పవన్,వినయ్,పెంచలయ్య,వెంకటరమణయ్య తదితరులు పాల్గొన్నారు

# శాకాంబరి దేవిగా వెలుగొందిన అమ్మవారు -- భక్తులను ఆకట్టుకున్న ప్రత్యేక అలంకరణ



శ్రీకాళహస్తి,పెన్ పవర్,మార్చ్, 19 : శ్రీకాళహస్తి పట్టణంలోని శ్రీకాళహస్తీశ్వర దేవస్థానంలో ఉగాది పండుగ సందర్భంగా అమ్మవారిని శాకాంబరి దేవిగా విశేషంగా అలంకరించారు. పండ్లు, కూరగాయలు, పూలతో చేసిన ఈ అలంకరణ భక్తులను ఆకట్టుకుంది. ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించిన అనంతరం అమ్మవారిని ఈ రూపంలో దర్శనమిచ్చేలా తీర్చిదిద్దారు. శాకాంబరి దేవి అనగా అన్నపూర్ణ రూపంగా భావించే ఈ అలంకరణలో సమృద్ధి, శ్రేయస్సు, సస్యశ్యామలం కోసం ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆలయానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉగాది పర్వదినాన ఈ విధమైన అలంకరణలు చూడటం ఆనందంగా ఉందని భక్తులు తెలిపారు.

# శ్రీకాళహస్తిలో ఘనంగా ఇఫ్తార్ విందు -- ముస్లిం సోదరులతో ఆప్యాయంగా కలిసిన బొజ్జల కుటుంబం










శ్రీకాళహస్తి,పెన్ పవర్,మార్చి, 19 : శ్రీకాళహస్తి పట్టణంలో పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాతృమూర్తి బొజ్జల బృందమ్మ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఇఫ్తార్ విందులో పాల్గొన్న ముస్లిం సోదర సోదరీమణులు, మత పెద్దలకు బృందమ్మ స్వయంగా వడ్డించి, వారిని ఆప్యాయంగా పలకరించారు. ఆమె చూపిన స్నేహభావం, వినయం కార్యక్రమానికి ప్రత్యేక ఆధ్యాత్మిక వాతావరణాన్ని తీసుకువచ్చింది. ఈ సందర్భంగా బృందమ్మ మాట్లాడుతూ, రంజాన్ మాసం అత్యంత పవిత్రమైనదని, ఉపవాస దీక్షలను కఠినంగా పాటిస్తూ ముస్లిం సోదరులు చూపుతున్న భక్తి అందరికీ ఆదర్శమని పేర్కొన్నారు. ఈ పవిత్ర సమయంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం తమకు ఎంతో ఆనందం, అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సేవలను కొనియాడుతూ, ముస్లిం సోదరులకు అన్ని విధాలుగా సదుపాయాలు కల్పించడంలో ఆయన ఎల్లప్పుడూ ముందుంటారని ప్రశంసించారు. షాదీ మహల్ అభివృద్ధి, నమాజ్ కోసం విస్తృత స్థలంకల్పించడం, భవిష్యత్తులో ఉర్దూ పాఠశాల స్థాపన వంటి కార్యక్రమాలు ఆయన కుటుంబం సమాజ సేవకు నిదర్శనమని పేర్కొన్నారు. తండ్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి ప్రారంభించిన అభివృద్ధి కార్యక్రమాలను సుధీర్ రెడ్డి మరింత ముందుకు తీసుకెళ్తూ, అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలుస్తున్న నాయకుడిగా ఎదుగుతున్నారని బృందమ్మ అభినందించారు. పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, పెద్ద సంఖ్యలో ముస్లిం సోదర సోదరీమణులు పాల్గొని విందును విజయవంతం చేశారు.

# 'జైలు నుండి పిన్నెల్లి విడుదల'



నెల్లూరు : పెన్ పవర్, మార్చి, 19: నెల్లూరు సెంట్రల్ జైల్లో 98 రోజులుగా అక్రమ కేసులో నిర్బంధంలో ఉన్న పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి కోర్టు బెయిల్ మంజూరు చేయడంతో గురువారం ఉదయం విడుదలయ్యారు. మాజీ మంత్రి ఉమ్మడి నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి, శాసనమండలి సభ్యులు పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్, నెల్లూరు రూరల్ ఇన్చార్జి ఆనం విజయకుమార్‌రెడ్డి, తదితరులు ఘన స్వాగతం పలికారు. కార్యకర్తలను, అభిమానులను కలిసిన అనంతరం నెల్లూరులోని కాకాణి నివాసానికి పిన్నెల్లి రామకృష్ణారెడ్డి చేరుకున్నారు. కాకాణి నివాసంలో ముఖ్య నాయకులను కలిసి, మాట్లాడిన తరువాత అక్కడ నుంచి, మాచర్లకు బయలుదేరి వెళ్లారు. రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ తమను చేయని తప్పునకు 98 రోజులు జైల్లో పెట్టారన్నారు. ఉగాది రోజు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి విడుదల కావడం సంతోషం కలిగించడంతో పాటు, ఇది ఒక శుభ సూచకమని కాకాణి గోవర్ధన్‌రెడ్డి తెలిపారు.

# ప్రజలు మెచ్చేలా ప్రశాంత వాతావరణంలో జాతర నిర్వహించాలి మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం



నాయుడుపేట, పెన్ పవర్, మార్చి 19 నాయుడుపేట పట్టణంలో వెలిసి ఉన్న గ్రామ దేవత శ్రీ పోలేరమ్మ జాతరను ప్రజలు మెచ్చేలా ప్రశాంత వాతావరణంలో నిర్వహించి, విజయవంతం చేయాలని మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం సూచించారు.శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా శ్రీ పోలేరమ్మ ఆలయ కమిటీ చైర్మన్ నానబాల సుబ్బారావు,కమిటీ సభ్యులతో పాటు పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారు ఆయనకు శాలువాలు కప్పి,సన్మానించి శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ మే నెల 5,6 తేదీల్లో జరుగునున్న నాయుడుపేట శ్రీ పోలేరమ్మ జాతరను ప్రశాంత వాతావరణంలో ప్రజలు మెచ్చేలా నిర్వహించి,విజయవంతం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నిత్యా కృష్ణారెడ్డి, ఆబోతుల బాబు,నల్లబోతుల రామారావు,నాయకులు ఆమవరపు సత్యం,మైలారి రాజశేఖర్, పోట్లపూడి రాజేష్, ఆకుల కుబేరుమణి,పసల గంగా ప్రసాద్, భారతాల సాయిరాం కిషోర్, బి ఎల్ శ్రీను, విన్నమాల మధు రెడ్డి, గాది రెడ్డి గోపి తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనులను ఆదుకోండి - జాతీయ ఎస్టీ కమిషన్ చైర్మన్‌కు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి వినతి





నెల్లూరు పెన్ పవర్ మార్చి 19. గిరిజన యువతకు ఉపాధి కల్పించేలా న్యుఫడీసీ ద్వారా200యూనిట్ల రుణాలను మంజూరు చేయాలి. చేపల వేట చేసుకునేందుకు వీలుగా బోట్లు, నెట్లు మరియు రవాణా వాహనాలను అందించాలి. కొడవలూరు మండలంలోని ఏకలవ్య గురుకుల పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించి గిరిజన బిడ్డలకు నాణ్యమైన విద్య అందించాలి. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అభ్యర్థనకు జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ చైర్మన్ అంతర్ సింగ్ ఆర్య సానుకూల స్పందన.గిరిజన సామాజిక వర్గాల సర్వతోముఖాభివృద్ధికి పెద్దపీట వేయాలన్నారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ చైర్మన్ అంతర్ సింగ్ ఆర్య నెల్లూరు పర్యటన సందర్భంగా జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో గిరిజనుల స్థితిగతులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ చైర్మన్ శ్రీ అంతర్ సింగ్ ఆర్య కలిసి గిరిజన సమస్యలపై ప్రత్యేక మెమొరాండం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లాలోని గిరిజనుల స్థితిగతులను వివరిస్తూ నెల్లూరు జిల్లాలో సుమారు 2.25 లక్షల మంది ఎస్టీ జనాభా ఉండగా అందులో దాదాపు 45 వేల మంది కేవలం కోవూరు నియోజకవర్గంలోనే నివసిస్తున్నారని పేర్కొన్నారు. అత్యధిక శాతం గిరిజనులు చేపల వేటపై ఆధారపడటంతో పాటు, సరైన పని దొరకని సమయంలో కూలి పనులకు వెళ్తూ స్థిరమైన ఆదాయం లేక దుర్భర పరిస్థితుల్లో జీవనం సాగిస్తున్నారని ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందేందుకు ప్రామాణికమైన కనీస ఆధార్ కార్డ్ సైతం లేని పరిస్థితిని ఆమె వివరించారు. చదువుకునే గిరిజన బిడ్డలు తల్లికి వందనం ఇలాంటి సంక్షేమ పథకాలు అందుకోలేని ధన్యం చూసి దాదాపు 600 కుటుంబాలకు జిల్లా అధికారుల సహకారంతో ఆధార్ కార్డులు ఇప్పించిన విషయాన్ని ఆమె సందర్భంగా జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ చైర్మన్ శ్రీ అంతర్ సింగ్ ఆర్య తెలిపారు.గిరిజన కుటుంబాల జీవన ప్రమాణాలు మెరుగుపరచడానికితక్షణమేఐదుకీలక అంశాలపై దృష్టి సారించాలని ఆమె కోరారు.?ముఖ్యంగా,గిరిజన యువతకు ఉపాధి కల్పించేలా న్యుఫడీసీ ద్వారా 200 యూనిట్ల రుణాలను మంజూరు చేయాలని, వారి సామాజిక అవసరాల కోసం 43 కమ్యూనిటీ హాల్స్ మరియు విద్యార్థుల కోసం రెండు అత్యాధునిక రీడింగ్ రూములను నిర్మించాలని విజ్ఞప్తి చేశారు.అలాగే, జలవనరులపై ఆధారపడి బతుకుతున్న ఇన్లాండ్ వాటర్ వేస్ వారి ద్వారాగిరిజనులకు చేపలుపట్ట చేసుకునేందుకు బోట్లు, నెట్లు మరియు మోపెడ్స్ లాంటి రవాణా వాహనాలను అందించి ఆదుకోవాలని కోరారు. కొడవలూరు మండలంలోని ఏకలవ్య గురుకుల పాఠశాలలో మౌలిక సదుపాయాల అభివృద్ధికినిధులుకేటాయించాలని,తద్వారాగిరిజనబిడ్డలకు నాణ్యమైన విద్య అందుతుందనిఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి విన్నవించారు. నిరుపేద గిరిజనుల ఆర్థిక స్వావలంబన కోసం కేంద్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని గిరిజనల సమస్యల గురించిజాతీయఎస్టీ కమిషన్ చైర్మన్ అంతర్ సింగ్ ఆర్య దృష్టికి తెచ్చారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా పాటుసర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డిపాల్గొన్నారు.ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ప్రస్తావించిన సమస్యల పట్లజాతీయఎస్టీ కమిషన్ చైర్మన్అంతర్ సింగ్ఆర్య సానుకూలంగా స్పందించారు.

# పిహెచ్సి స్థలాన్ని పరిశీలించిన కావలి ఎమ్మెల్యే









కావలి పెన్ పవర్, మార్చి, 19:బోగోలులోని తహసీల్దార్ కార్యాలయం సమీపంలో నూతనంగా నిర్మించనున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సంబందించిన స్థలాన్ని కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి గారు గురువారం పరిశీలించారు. దాతలు బచ్చు కృష్ణ కుమార్ - సంధ్య దంపతులు దీనిని నిర్మిస్తుండగా, శుక్రవారం శంకుస్థాపన కార్యక్రమం జరగనుంది. నిర్మాణం విషయంలో ఎలాంటి రాజీ పడకుండా, ఎక్కడా నాణ్యత లోపం లేకుండా చూడాలని దాతలకు ఎమ్మెల్యే సూచించారు. ఈ ప్రాంతంలో నిర్మించే ప్రాథమిక వైద్యశాల ఎంతో మందికి విశిష్ట సేవలు అందించనున్నదని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో బోగోలు టీడీపీ మండల అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు, చిలకపాటి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.







# కొండ శ్రీకాంత్ రెడ్డి కి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే



కావలి పలనాడు జ్యోతి బోగోలు మండలం విశ్వనాదరావు పేట కు చెందిన కొండ శ్రీకాంత్ రెడ్డి అకాల మరణం చెందారు. విషయం తెలుసుకున్న కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి గారు గురువారం వారి నివాసానికి చేరుకొని ఆయన పార్థివ దేహాన్ని దర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బోగోలు మండల టిడిపి అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి లేళ్లపల్లి సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

# పోలేరమ్మ ఆలయ నిర్మాత కందిశెట్టి రామ్మూర్తి కిఉగాది సత్కారం ...



కావలి. పెన్ పవర్, మార్చి, 19: శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గం కావలి నగరం లో ఉన్న పోలేరమ్మ మిట్టలోని పురాతన పోలేరమ్మ ఆలయ స్థానంలో తన సొంత నిధులతో నూతన ఆలయాన్ని భారీగా నిర్మించిన విశ్రాంత బ్యాంకు ఉద్యోగి కంది శెట్టి రామ్మూర్తి ని ఉగాది సందర్భంగా భక్తుల సమక్షంలో సత్కరించడం జరిగింది. ఎవరూ ఊహించని విధంగా కావలి పట్టణంలో ఎన్నో సంవత్సరాలుగా లక్షలాదిమందికి ఆరాధ్య దైవమైన పోలేరమ్మ తల్లి నూతన ఆలయాన్ని అతి తక్కువ సమయంలో స్వంత నిధులతో నిర్మించి కావలి వాసులకు ఒక మంచి కానుకను ఆధ్యాత్మిక కేంద్రాన్ని ఇచ్చారని ,ఈ సందర్భంగా కొనియాడుతూ హిందూ ధార్మికతను కాపాడుతున్న నేపధ్యంలో ఆర్ఎస్ఎస్ ప్రతినిధి మొగళ్లపల్లి రాజా ,అమ్మ ఫౌండేషన్ చైర్మన్ నున్నా మురళి సీనియర్ పాత్రికేయుడు జయప్రతాప్ రెడ్డి మరియు భక్తుల ఆధ్వర్యంలో శాలువాలతో సత్కరించి, హైందవ ధర్మం కోసం సుధీర్ఘ పోరాటం చేసిన ఛత్రపతి శివాజీ ప్రతిమను రామ్మూర్తికి బహుహకరించారు. ఈ సందర్భంగా రామ్మూర్తి మాట్లాడుతూ పోలేరమ్మ ఆశీస్సులతోనే మందిరాన్ని నిర్మించానని కాపాడుకోవలసింది కావలిలోని ఆమె భక్తులేనని అన్నారు.

# న్యూఢిల్లీలో డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం నాలెడ్జ్ సెంటర్ ప్రారంభం

- దేశంలోని విద్యా సంస్థలు మరియు పరిశ్రమలు ఏరోస్పేస్ రంగంలో పరిశోధనల దిశగా ముందడుగు వేయాలి.
- విదేశీ పరిజ్ఞానంపై ఆధారపడకుండా సొంతంగా ఏరోస్పేస్ రంగాన్ని బలోపేతం చేసుకోవాలి.
- డి ఆర్ డి ఓ మాజీ చైర్మెన్, ప్రస్తుత ఏరోనాటికల్ సొసైటీ ఆఫ్ ఇండియా అధ్యక్షులు డాక్టర్ జి సతీష్ రెడ్డి.









నెల్లూరు పెన్ పవర్, మార్చి, 19:స్వదేశీ సాంకేతికతను అభివృద్ధి చేయడం ద్వారానే డాక్టర్ కలాం గారు కలగన్న 'వికసిత భారత్' సాధ్యమవుతుందన్నారు డి ఆర్ డి ఓ మాజీ చైర్మెన్ మరియు ప్రస్తుత ఏరోనాటికల్ సొసైటీ ఆఫ్ ఇండియా అధ్యక్షులు డాక్టర్ జి సతీష్ రెడ్డి గారు. ఏరోనాటికల్ సొసైటీ ద్వారా దేశీయ యువ శాస్త్రవేత్తలను ప్రోత్సహించే కార్యక్రమంలో భాగంగా డాక్టర్ సతీష్ రెడ్డి నేతృత్వంలో న్యూఢిల్లీలోని ఏరోనాటికల్ సొసైటీ ఆఫ్ ఇండియా ప్రధాన కార్యాలయంలో డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం నాలెడ్జ్ సెంటర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ సతీష్ రెడ్డి మాట్లాడుతూ విదేశీ పరిజ్ఞానంపై ఆధారపడకుండా సొంతంగా ఏరోస్పేస్ సామర్థ్యాలను బలోపేతం చేసుకోవాలని ఆకాంక్షించారు. ఈ నాలెడ్జ్ సెంటర్ శాస్త్రవేత్తలు మరియు పరిశ్రమలకు మధ్య వారధిలా పనిచేసి భారత దేశాన్ని గ్లోబల్ ఏరోస్పేస్ హబ్‌గా మారుస్తుందని డాక్టర్ సతీష్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు మరియు నీతి ఆయోగ్ సభ్యులు డాక్టర్ వి.కే. సరస్వత్ మాట్లాడుతూ డాక్టర్ కలాం స్ఫూర్తి కొనసాగింపుగా యువ శాస్త్రవేత్తలను పోషించడంలో డాక్టర్ సతీష్ రెడ్డి చొరవను కొనియాడారు. దేశీయ వైమానిక రంగ అనుసంధానాన్ని బలోపేతం చేసేందుకు ఉద్దేశించిన రీజినల్ ట్రాన్స్‌పోర్ట్ ఎయిర్‌క్రాఫ్ట్ అభివృద్ధిపై ఈ సందర్భంగా ప్రత్యేకంగా చర్చించారు. రీజినల్ ట్రాన్స్‌పోర్ట్ ఎయిర్ క్రాఫ్ట్ పూర్తి స్థాయిలో అందుబాటు లోనికి వస్తే దేశంలోని మారుమూల ప్రాంతాలకు వైమానిక కనెక్టివిటీ మరింత సులభతరం కానుందని వారు అభిప్రాయపడ్డారు.

# వాసవి క్లబ్ సేవన్ లయన్స్ ఆధ్వర్యంలో ఉగాది పండుగ వేడుకలు










కావలి, పెన్ పవర్, మార్చి, 19: కావలి పట్టణంలోని శ్రీ తిరుమల జనర్సల్ స్టోర్స్ వద్ద వాసవి క్లబ్బు సెవెన్ లైన్స్ ఆధ్వర్యంలో ఉగాది పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. షడ్రుషులతో కూడిన ఉగాది పచ్చడని అందజేశారు. కావలిశాఖకి చెందిన వాసవి క్లబ్ సెవెన్ లైన్స్ అధ్యక్షులు సువర్ణ శ్రీనివాస్,వాసవి లెజండ్స్ అనుమల శెట్టి కామాక్షి ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు ఘనంగానిర్వహించారు. ముందుగా శ్రీ వాసవి అమ్మవారి,తెలుగుతల్లి చిత్రపటాలను దర్శించుకున్నారు. అనంతరం ఉగాది పచ్చడిని పంపిణీ చేశారు.ప్రజలఅందరికి ఈ ఏడాది మంచి జరగాలని,సుఖ సంతోషాలు తో ఉండాలి అని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ వనిత లెజండ్స్ సభ్యులు అనుమల శెట్టికామాక్షి ,దుగ్గిశెట్టి హేమలత ,వేమూరిసువర్ణ ,లక్ష్మి , వాసవి క్లబ్ జిల్లా డివిజనల్ ఆఫీసర్ డా.పాదర్తి నాగరాజు, సువర్ణ శ్రీనివాసులు,కార్యదర్శి పెసల పవన్ ,యోల్చురి రవి,రాజా సుబ్బారావు,పాదర్తి ఉదయ్ కుమార్,తెలుగు ధ్యానపీఠం అధ్యక్షులు జిల్లా శ్రీనివాసులు, లోక్ అదాలత్ సభ్యులు మాలకొండ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.